# బీఆర్ఎస్, బీజేపీల మ్యాచ్ ఫిక్సింగ్

## ప్రధాని మోడీ పర్యటన వేళ భట్టి బహిరంగ లేఖ



మంచిర్యాల,ఏప్రిల్ 7 (యదార్థవాది) వతొమ్మిది ఏళ్ల పాలనలో రాష్ట్రానికి కేటాయించిన పథకాలు, ప్రాజెక్టులు ఏమిటని ప్రశ్నిస్తూ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి సీఎల్పీ నేత భట్టి విక్రమార్క బహిరంగ లేఖ రాశారు. మోదీ తెలంగాణ పర్యటన నేపథ్యంలో 30 ప్రశ్నలతో కూడిన లేఖను భట్టి విడుదల చేశారు. లేఖలో ప్రధాని మోదీకి భట్టి పలు ప్రశ్నల సంధించారు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమలు ఏమయ్యాయిని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ ఎందుకు జరపడం లేదు..మీకు కేసీఆర్ కున్న లోపాయికార ఒప్పందం ఏమిటీ..? కేసీఆర్ కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు జరిగిన సహారా, ఈఎస్ఐ కుంభ కోణాలపై ఎందుకు మౌనం పాటిస్తున్నారు?. కేసీఆర్ కుటుంబానికి సంబంధం ఉన్న మద్యం కుంభకోణం కేసులో పురోగతి ఎందుకు లేదు. మీకు కేసీఆర్‌కు మ్యాచ్ ఫిక్సింగ్ అయిందా..? విభజన హామీలను ఎందుకు అమలు చేయడం లేదు. గిరిజన యూనివర్సిటీ ఏమైందఅని అంటూ మోదీకి లేఖలో భట్టి విక్రమార్క ప్రశ్నించారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రస్తుతం పాదయాత్ర నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పాదయాత్రకు బ్రేక్ ఇచ్చారు. అనంతరం విక్రమార్క పాదయాత్రను మొదలుపెట్టారు. ఈ పాదయాత్రకు కాంగ్రెస్ శ్రేణులు, ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. భట్టి పాదయాత్ర వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పాదయాత్ర కొనసాగుతోంది. ప్రజల సమస్యలను, వారి బాధలను తెలుసుకుని పాదయాత్ర చేస్తున్నారు. ఇప్పటికే రేవంత్ పాదయాత్ర కాంగ్రెస్ శ్రేణుల్లో జోష్ వచ్చింది. ఇప్పుడు భట్టి చేపట్టిన పాదయాత్రతో కాంగ్రెస్ మరింత ఊపందుకుంది. దీంతో హస్తం శ్రేణుల్లో నూతనోత్సహం నెలకొంది.




## కవిత, కేటీఆర్ జైలుకు

# పోవడం పక్కా!

### లిక్కర్ స్కాంలో కవిత..
### లీకేజీ స్కాంలో కేటీఆర్
### బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ జోస్యం
### కరీంనగర్ జైలు నుంచి బండి విడుదల

కరీంనగర్ ఏప్రిల్ 7 (యదార్థవాది) హనుమకొండ జిల్లా జడ్జి బండికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. శుక్రవారం బెయిల్ పత్రాలను జైలులో సమర్పించగా ఉదయం 9 గంటలకు బండి సంజయ్ జైలు నుంచి బయటికి వచ్చారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనపై అక్రమంగా కేసులు పెట్టిన కేసీఆర్‌కు టుంబంపై నిప్పులు చెరిగారు.

కేసీఆర్‌ది లిక్కర్ లీకేజీ కుటుంబం

సీఎం కేసీఆర్‌కుటుంబమే లిక్కర్, లీకేజీల కుటుంబమని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. టీఎస్‌పీఎస్సీ పేపర్‌లీక్ విషయంలో కొడుకు కేటీఆర్‌ను కాపాడుకోవడానికి సీఎం తనపై కుట్ర కేసు నమోదు చేశారని ధ్వజమెత్తారు. పదో తరగతి ప్రశ్నపత్రం లీక్‌కేసుతో సంబంధం ఉందని వరంగల్‌సీపీ తన టోపీపై ఉన్న మూడు సింహాలపై ప్రమాణం చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. పదో తరగతి పశ్నపత్రం లీకేజీ కేసులో తన ప్రమేయం ఉన్నట్లు భావిస్తే సిట్టింగ్ జడ్జితో విచారణకు సిద్ధమని

మిగతా 2లో..

## బండికి నేతల పరామర్శ



2లో..

## వైద్యా రంగానికి కేసీఆర్ ప్రాధాన్యత

### శంకర నేత్రాలయాన్ని ప్రారంభించిన మంత్రి కేటీఆర్

హైదరాబాద్ ఏప్రిల్ 7(యదార్థవాది) తెలంగాణలో వైద్య, ఆరోగ్య రంగానికి ముఖ్యమంత్రి కేసీఆర్ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారని మంత్రి కేటీఆర్ అన్నారు. ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఏర్పాటు చేశామని తెలిపారు. ప్లలె, బస్తీ దవాఖానలతో పేదల

మిగతా 2లో..




## కేసీఆర్‌కు పోయేకాలం దాపురించింది



- పోలీసులను అడ్డంపెట్టుకుని వేధింపులు
- నోటీసులు, జైల్లకు భయపడేవాళ్లం కాదు
- సింగరేణిని అప్పులపాలు చేస్తున్న ప్రభుత్వం
- మండిపడ్డ ఈటెల రాజేందర్

2లో..



2లో..

## వ్యాక్సినేషన్‌లో ముందున్నాం

### మంత్రి హరీశ్ రావు

## చదువుకున్న వ్యక్తి ప్రధాని కావాలి

### జైలు నుంచి లేఖ విడుదల చేసిన సిసోడియా



2లో..



## కేసీఆర్‌ది అలీబాబా మంత్రివర్గం

- టీఎస్పీఎస్సీ లీకుల్లో సీఎం కేసీఆర్ హస్తం
- బీజేపీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ తరుణ్ ఛుగ్
- 30 లక్షల మంది విద్యార్థుల భవిష్యత్‌తో ఆడుకుంటున్న కేసీఆర్
- కేసీఆర్ రాజ్యాంగం నడుస్తోందని ఆగ్రహం వ్యక్తం తరుణ్ ఛుగ్

2లో..

## ఏపీలో మాఫియా రాజ్యం

### వైసీపీ అధికారంలోకి వచ్చాక వ్యవస్థలన్నీ నాశనం
### ఆలోచించి ఓటేయకపోతే నెత్తిన కూర్చోవడం ఖాయం
### పాదయాత్రలో లోకేశ్ ధ్వజం

అనంతపురం,ఏప్రిల్ 7(యదార్థవాది) రాష్ట్రంలో చెత్త ప్రభుత్వం అధికారంలో ఉందని వైసీపీ ప్రభుత్వంపై టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. చెత్తపైనా పన్ను వేస్తున్న చెత్త ప్రభుత్వం అని మండిపడ్డారు. లక్షల కోట్ల అప్పులు చేసినా ఆ నిధులతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేదన్నారు. ఏపీలో డ్రగ్ , ల్యాండ్ మాపియాలు పెరిగిపోయాయని ఆయన మండిపడ్డారు. జనంపై వైసీపీ కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని ఆరోపించిన బాలకృష్ణ.. రాష్ట్ర ప్రభుత్వానిది సైకో మనస్థత్వం గా ఉందని వ్యాఖ్యానించారు. తాను సైకాలజీ చదవకపోయినా తనకు మించిన సైక్రియాట్రిస్ట్ లేరన్నారు. వైసీపీ రాష్ట్రంలో

మిగతా 2లో..



2లో..

